ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

DPTO-ఆఫీసు,

Case No.02/797(03)/2025-DPTO(B)

బాపట్ల, తేది. 14 .07.2025

**OPRS టెండరు ప్రకటన**

ఏ.పి.యస్.ఆర్.టి.సి, బాపట్ల జిల్లానందు **OPRS (On-line Passengers Reservation System)** కాంట్రాక్టు పనులు నిర్వహించుట కొరకు ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది.

టెండరు దాఖలు చేయడానికి ముందుగా ఈ క్రింది నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెను.

టెండరు ఫారాలు తేది 17.07.2025 నుండి 29.07.2025 వరకు అన్ని పనిదినములలో ఉ. 10.30 గంటల నుండి సా. 5.00 గంటల వరకు డిపో మేనేజరు- చీరాల మరియు జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి- బాపట్ల వారి కార్యాలయములలో విక్రయించబడును.

1) పైన తెలుపబడిన కాంట్రాక్ట్ పనులు **OPRS (On-line Passengers Reservation System)**, నిర్వహణ కొరకు టెండరు ఫారమునకు ధర రు.885/- (GST తో కలిపి)

| Sl. No. | Unit | Name of the Contract | No. of persons to be engaged | Contract Value with 7% profit margin Rs. | EMD Amount on total Contract period Rs. | Contract period |
|---|---|---|---|---|---|---|
| 01. | DM-BPTL& DM-CRL | OPRS | BPTL-1<br>CRL –2<br>TOTAL-3 | 50,406/- | 30,244/- | 2+1 Yr. |

01) OPRS కాంట్రాక్ట్ విలువ నెలకు రు.50,406/- (7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి) మరియు కంప్యూటరు మరియు ప్రింటర్ లకు నెలకు రు.3,000/- అద్దె ఛార్జీలు క్రింద ఇవ్వబడును. బాపట్ల రిజర్వేషన్ కౌంటర్ నందు ఒక కంప్యూటరు మరియు ప్రింటరుకు, చీరాల రిజర్వేషన్ కౌంటర్ నందు ఒక కంప్యూటరుకు అద్దె చార్జీలు ఇవ్వబడును. అవసరమైన చోట అదనపు కంప్యూటరు మరియు ప్రింటర్ లను కాంట్రాక్ట్ దారుడే ఏర్పాటు చేయవలెను. అదనముగా ఏర్పాటు చేసిన వాటికి అద్దె చెల్లించబడదు.

02) పూర్తిచేసిన టెండరు దరఖాస్తులు, నియమ నిబంధనలు ప్రతి పేజీ మీద టెండరు దారుడు తప్పనిసరిగా సంతకము చేయవలెను.

03) సీలు వేసిన కవరుపై టెండరు యొక్క పేరు స్పష్టముగా వ్రాయవలెను. మరియు టెండరు ఫారముపై టెండరు దారుని ఫోటో అతికించవలెను.

04) టెండరు దరఖాస్తు ఎవరి పేరున తీసుకొంటే వారి పేరున మాత్రమే టెండరు దాఖలు చేయవలెను.

05) టెండరు షెడ్యూలులో ప్రకటించిన పనియొక్క కాంట్రాక్ట్ కాలపరిమితి మరియు టెండరు విలువ షెడ్యూలు నందు ఇవ్వబడినది.

06) టెండరుదారులు టెండరు నోటిఫికేషన్ లో చూపబడిన కాంట్రాక్ట్ విలువ మొత్తానికన్నా తక్కువ కోట్ చేయరాదు. అట్లు కోట్ చేసినట్లయితే అట్టి టెండర్లు తిరస్కరించబడును. మరియు దరావత్తు సొమ్ము కార్పొరేషన్ కు జమచేయబడును.

07) టెండరుదారుడు లేదా అధీకృత లేఖతో అతని ప్రతినిధులు టెండరు తెరిచే సమయములో తప్పనిసరిగా హాజరుకావలెను.

08) PF, ESI Code, PAN Card మరియు GST Registration కలిగి ఉన్న సంస్థలు, ఏజెన్సీలు, వ్యక్తులు మాత్రమే టెండరు నందు పాల్గొనవలెను.

09) అన్ని అర్హతలు ఒకేలా ఉన్నప్పుడు లాటరీ పద్ధతిపై టెండరు ఖరారు చేయబడును

10) పనియొక్క స్వభావము మరియు పూర్తి వివరములు టెండరు నోటీసు నియమ నిబంధనల యందు పొందుపరచడమైనది.

11) పూర్తి వివరములు మా website:http://www.apsrtc.gov.in ద్వారా తెలుసుకొనగలరు.

12) మిగతా వివరముల కొరకు జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము-బాపట్ల సంప్రదించగలరు.

13) ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు రద్దుచేయుటకు మరియు వాయిదా వేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

14) సంబంధిత అధికారి అనుమతి లేనిదే పని చేయు సిబ్బందిని మార్చకూడదు.

15) టెండర్లు ది. 30.07.2025 న నిర్వహించబడును.

16) టెండరు షెడ్యూలులో సూచించిన దరావత్తు మొత్తమును APPTD, Bapatla పేరున తీసిన డిమాండు డ్రాఫ్ట్ జతచేసి జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి వారి కార్యాలయము, బాపట్లలో ఉంచబడిన టెండరు బాక్సునందు తేదీ.30.07.2025న ఉ.10.30 గంటల నుండి మధ్యాహ్నము 02.00 గం.ల మధ్యలో సీల్డ్ కవర్లు టెండరు బాక్సులో వేయవలెను.

17) సీల్డ్ టెండరు బాక్స్ జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, బాపట్ల తేదీ 30.07.2025 న మధ్యాహ్నము 03.00 గం.లకు టెండరుదారులు మరియు సెక్యూరిటీ వారి సమక్షములో టెండరు కమిటీచే తెరువబడును.

18) కాంట్రాక్టుదారుడు నియమింపబడిన ప్రతి వ్యక్తికి రు.10,00,000/-(పది లక్షల రూపాయిల) ల ప్రమాద భీమా పాలసీని చేయవలెను. ఆపాలసీ యొక్క ప్రీమియమును కాంట్రాక్టుదారుడే భరించవలెను. నియమించే ముందే పాలసీ యొక్క నకలును ఆఫీసులో అందచేయవలెను.

I/C PO-BPTL